MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC hmda Growing Global TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 11-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఫసల్వాదిలో డీజీపీ భగవత్ రోడ్డు భద్రత అవగాహన సభ

- నో హెల్మెట్ -నో ఎంట్రీ' అమలు చేస్తాం: సర్పంచ్
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ: ఎస్పీ
- సురక్షిత ప్రయాణమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం: కలెక్టర్
- హెల్మెట్ ప్రాణరక్షణ కవచం: డీజీపీ భగవత్
- మద్యం సేవించి వాహనం నడపొద్దు: డీజీపీ హెచ్చరిక
- గ్రామస్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ, హెల్మెట్ల పంపిణీ
- గమ్యానికి చేరడం కంటే సురక్షితంగా చేరడమే ముఖ్యం: డీజీపీ
- ఫసల్వాడి గ్రామ సభలో డీజీపీ భగవత్ -రోడ్డు భద్రతపై 'అరైవ్ అలైవ్' సందేశం






**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 10:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఫసల్వాది గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ లా అండ్ ఆర్డర్, మహేష్ మురళీధర్ భగవత్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామంలో "నో హెల్మెట్ - ఎంట్రీ" విధానాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ..

మిగతా 2లో



# మేడిగడ్డ పునరుద్ధరణ..
# సాగునీటి కల సాకారం..!!

- సాగునీటి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ
- నవంబర్‌లో మరమ్మతుల పనులకు శ్రీకారం
- జూలై తొలి వారానికల్లా సాంకేతిక పరీక్షల పూర్తి
- ఐఐటీ బాంబే నిపుణులతో సంయుక్త కార్యాచరణ
- రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన అజెండా : మంత్రి ఉత్తమ్

4లో






7లో

# "డబ్బులు ఇస్తేనే లోడింగ్"

## కన్నెపల్లి వాగులో అక్రమ వసూళ్ల ఆరోపణలు

- రూ.3 వేల నగదు ఇస్తేనే లోడింగ్ చేస్తామన్న సిబ్బంది
- ఫిర్యాదుదారుడి ఆరోపణ - మేనేజింగ్ డైరెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు
- అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి

# మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కు సుందరమైన పార్క్ రా చెరువు మినీ ట్యాంక్ బండ్

**ఆత్మకూరు(ఎం),జూన్10/క్రైమ్ మిర్రర్:** బోడుప్పల్ ప్రజల దశాబ్దాలకల రా చెరువు సుందరికరణ.. విష వలయంలో చిక్కుకుని కాల కూట తాటాకంలా మారిన రా చెరువు వల్ల ప్రజల అనారోగ్య సమస్యలు అలావుకానివి ఆర్థిక నష్ట దాయిని కూడా గాలి కాలుష్యం. భూగర్భ జల కాలుష్యం. సకల జీవరాసులకు సంకట పరిస్థితి.విషసర్పల విన్యాసాలతో ప్రజలు భయబ్రాంతులకు గురిఅయిన పరిస్థితి మందు బాబుల చీకటి వ్యసనాలతో సతమతమయ్యే పరిస్థితి ఆ సందర్బంగా రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు ఒక అడుగు ముందుకు వేసి అనేక కార్యమాలు చేసే క్రమంలో స్వచంద సంస్థల, వివిధ సంఘాల గ్రామ పెద్దల, వివిధ పార్టీల నాయకుల, మీడియా ప్రతినిధుల,ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,వివిధ శాఖల మంత్రుల,మున్సిపల్ కమీషనర్, ఇరిగేషన్,పొల్యూషన్ బోర్డు, నాచారం, మల్లాపూర్, ఇండస్ట్రీయల్ కమిషనర్, ఇండస్ట్రి అసోసియేషన్ ఇలా అనేక రూపాల్లో స్వచ్ఛందంగా కృషి చేసిన రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులకు ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు ప్రస్తుత పరిస్థితిలో యువ నాయకులు మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్ రా చెరువు పరిస్థితి చూసి చలించి అనేక పర్యాయలు పర్యటించి మున్సిపల్ కమిషనర్,డిప్యుటీ మేయర్,పాలక మండలి సభ్యులు, హెచ్ఎండీఏ అధికారులతో పర్యటన చేసి ముందు చూపుతో ప్రజా ఆరోగ్య ఆర్థిక ఇబ్బంది తీర్చడం కోసం పట్టుదలతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్ తో కలిసి అనేక దపాలుగా వివిధ అధికారుల మంత్రులతో చర్చించి రా చెరువునీ మినీ ట్యాంక్ బండ్ గా చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తూ పట్టు వీడని విక్రమార్కునిలా హెచ్ఎండీఏ. సర్కార్ నిధులు విడుదల చేయించి రా చెరువును మినీ ట్యాంక్ బండ్ లా రూపు దిద్దుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కే ఒకఅతి పెద్ద మనిహారం లా పార్క్ రూపంలో అతి త్వరలో ప్రజలకు అందుబాటులో కి రానుంది.ఒక పక్కన పార్క్ అభివృద్ధి పనులు జరిగితున్న వందలాది మంది ప్రజలు వాకింగ్ కి ఉదయం,సాయంత్రం రావడం కోసమె రుపు. ఈ సందర్బంగా రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డా లక్ష్మీవీర మల్లు, చెంద్ర శేఖర్, నాగభూషణశీ, సత్యనారాయణ, రామరావు, అంజల్ రెడ్డి,రాము,మొదలైన అనేక మంది మాజీ మేయర్ అజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.



# బ్రహ్మపురి కాలనీ ప్రజల సమస్యల పరిష్కారానికి మరో ముందడుగు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** శక్తిసాయి నగర్ డివిజన్ పరిధిలోని బ్రహ్మపురి కాలనీలో నెలకొన్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యల శాశ్వత పరిష్కారానికి,గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రహ్మపురి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,అధ్యక్షులు మద శంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సుడి నరేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్లు బొడ్డునాగమల్లయ్య,షేక్ అన్వర్,అలాగే కాలనీ అసోసియేషన్ సభ్యులు యాకుబ్ పాషా,పాటి రాజ్ రెడ్డి, బూడిద స్వామి గౌడ్, బీసా సత్యనారాయణ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, రవికాంత్ గౌడ్, భూమల్ల లక్ష్మణ్, గురువయ్య పాల్గొన్నారు.అదేవిధంగా ఉమ్మడి మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కప్పర సాయి, కోయిగూర బాలరాజ్ గౌడ్,విజయ్ రెడ్డి హెచ్‌బీ కాలనీ కాంగ్రెస్ నాయకులు రూపేందర్ రెడ్డి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# భవన కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

**-మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్**

**చౌటుప్పల్,జూన్ 10, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో సమ్మెచేస్తున్న భవన నిర్మాణా కార్మికులను బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి తమ సంఘీభావం ప్రకటించారు. భవన నిర్మాణా కార్మికులను ఉద్దేశించి మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులు, భవన నిర్మాణ యజమానులు ఎంటువంటి సమస్యలు లేకుండా సరైన పరిష్కారం కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి వాటిని పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, జిల్లా మత్స్య పారిశ్రామిక చైర్మన్ పాశం సంజయ్ బాబు ,సింగల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య,ఆందోల్ మైసమ్మ చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొనారు.



# ఫసల్వాదిలో డీజీపీ భగవత్ రోడ్డు భద్రత అవగాహన సభ

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు ప్రమాదాలకు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించి పరిమిత వేగంతో ప్రయాణించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమం లక్ష్యమన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించారు. డీజీపీ మహేష్ మురళీధర్ భగవత్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొబైల్ ఫోన్‌కు రక్షణ కల్పించినట్లే తమ ప్రాణాలకు రక్షణగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, కార్లలో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని చెప్పారు. పండుగల సందర్భంగా బహుమతులుగా హెల్మెట్లు ఇవ్వడం మంచి సంప్రదాయంగా మారాలని సూచించారు. "గమ్యస్థానానికి చేరుకోవడం ముఖ్యమే, కానీ సురక్షితంగా చేరుకోవడం మరింత ముఖ్యమైనది" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళు తున్నామని డీజీపీ పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డీఎంహెచ్‌వో లలిత, ఆర్డీవో రాజేందర్, రవాణా శాఖ జాయింట్ కమిషనర్ వెంకటరమణ, డీఎస్పీ సత్యయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# చిన్న కొండూరులో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక

**చౌటుప్పల్,జూన్ 8, క్రైమ్ మిర్రర్:** ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా చిన్నకొండూరు గ్రామ సభను గ్రామ సర్పంచ్ అధ్యక్షుతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ శోభారాణి , ఇంచార్జ్ ఎంపీడీఓబి.విజయ్ కుమార్, ఎంపీవో అంజి రెడ్డి ఏఈ లు పాల్గొని ప్రజా పాలనకు సంబంధించిన పలు అంశాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో చిన్న కొండూరు సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, పెద్ద కొండూరు సర్పంచ్ గుండెబోయిన శిరీష, మసీదు గూడెం సర్పంచ్ మర్రి వంశీధర్ రెడ్డి, గుండ్ల బాయి సర్పంచ్ నందగిరి వెంకటేష్, ఆరెగూడెం సర్పంచ్ అన్న పల్లి ధనలక్ష్మి, పంతంగి సర్పంచ్ కాకి శ్రీలత, కాట్రేవు సర్పంచ్ బోయ మహేంద్ర మనీ, మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





# గ్రామ మహిళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మండల పరిధిలోని పెద్దముకరాల గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఎల్లయ్య, ఏపీఎం చంద్రయ్య ఆధ్వర్యంలో, మాజీ అధ్యక్షురాలు పద్మ సమక్షంలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. గత గత 15 సంవత్సరాలుగా కొనసాగుతున్న పాలకవర్గాన్ని రద్దుచేసి నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా బీరం వకులాదేవి, కార్యదర్శిగా గంగారపు సునిత, కోశాధికారిగా ముకురాల పద్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమములో సిసిలు యాదగిరి, సువర్ణ, వివోఏలు దేవయ్య, ఎల్లయ్య, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన,సర్పంచ్, ఏఈఓ

# గ్రామ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

**మునుగోడులో ఘనంగా గ్రామసభ నిర్వహణ**

**మునుగోడు, జూన్ 10:** మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడిఓ విజయభాస్కర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన మరియు రాబోయే కాలంలో చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సభకు వివరించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి మరియు సంక్షేమ పథకాల అమలుకు తమ పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు,సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారంపై అధికారులు సానుకూలంగా స్పందించారు.





# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చేయాలి

**అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి**

**ఏబీవీపీ కల్వకుర్తి శాఖ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చేపట్టి అనుమతులు లేని పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏబీవీపీ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో కల్వకుర్తి విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, ఫీజుల భారం, ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం ఏబీవీపీ కల్వకుర్తి నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీటి సమస్య, మరుగుదొడ్లు, ఫర్నిచర్ ఇతర విద్యా సౌకర్యాల లోపంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్లు ఇతర విద్యా సామగ్రి అందేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని




కఠినంగా అమలు చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనల ప్రకారం వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల హక్కుల కోసం ఏబీవీపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్ యాదవ్, కార్యకర్తలు, శివరాం, చరణ్, భరద్వాజ్, నర్సింహా, ప్రణీత్, సిద్ధార్థ, శ్రీశైలం, హేమంత్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు గ్రామ సభలో సీఐ దూది రాజు.

**అరైవ్ అలైవ్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన.**

**శాంతిభద్రతల్లో రాజీ లేదు, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి**




**నాంపల్లి(క్రైమ్ మిర్రర్):** గ్రామ అభివృద్ధి, శాంతిభద్రతలు, సామాజిక బాధ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో నిర్వహించిన, గ్రామ సభలో నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడిన సీఐ రాజు, పల్లెలు బాగుంటేనే అన్నదాత బాగుంటాడు. అన్నదాత బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది అంటూ ప్రసంగించారు..

**అరైవ్ అలైవ్ కార్యక్రమంతో ప్రజల ప్రాణాలకు రక్షణ**

గ్రామ సభలో సీఐ దూది రాజు మరో కీలక అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్లే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతో మంది శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతిని ఇబ్బంది పడ్డారని గుర్తుచేశారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే ప్రాణాలతో పాటు, కుటుంబ భవిష్యత్తు కూడా నాశనమవుతుందన్నారు. మితిమీరిన వేగం వల్ల ఒక్క క్షణంలో కుటుంబం రోడ్డున పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాల్లో అనుకోకుండా ఏదైనా సాంకేతిక సమస్య ఏర్పడినప్పుడు, సెల్ఫ్ డిఫెన్స్ పద్ధతిలో వాహనాన్ని నియంత్రించేలా డ్రైవింగ్ చేయాలని సూచించారు. అరైవ్ అలైవ్ ప్రోగ్రాంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చన్నారు. ఇది పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన గుర్తు చేశారు.

**శాంతిభద్రతల్లో వెనక్కి తగ్గేది లేదు**

లా అండ్ ఆర్డర్ నియంత్రణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన ఆయన, ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసు శాఖ పూర్తి కట్టుబడి ఉందన్నారు. అనుమానిత కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించిన సీఐ, భూ తగాదాల వంటి సమస్యలకు కోర్టు ద్వారానే న్యాయపరమైన పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే పోలీసులు ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మేము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**సైబర్ మోసాలపై హెచ్చరిక**

ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేసిన ఆయన, ఎవరికీ ఓటీపీ, బ్యాంక్ వివరాలు చెప్పవద్దని సూచించారు. బ్యాంక్ సిబ్బంది ఎప్పుడూ ఫోన్లో ఓటీపీ అడగరని, తెలియని లింక్లు క్లిక్ చేయడం, తెలియని వారికి వివరాలు ఇవ్వడం వల్ల మోసపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యువత ఆదర్శంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా పుట్టిన ఊరికి, కన్నవారికి మంచి పేరు తీసుకురావాలని సీఐ దూది రాజు పిలుపునిచ్చారు.

# రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్, జూన్ 10 :** మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) కార్యాలయంలో బుధవారం రైతులకు జిలుగు విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి ఏఈఓ నేతాజీతో కలిసి రైతులకు విత్తనాలు అందజేశారు.భూసారాన్ని పెంచడానికి జిలుగు విత్తనాలు దోహదపడతాయాన్ని,ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అవలంబించాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల, సీఈఓ పాలకూరి సుఖేందర్,వార్డు సభ్యులు బీమనపల్లి పవిత్ర కిరణ్,నన్నూరి అశోక్ రెడ్డి,మహేష్,స్వామి,లింగస్వామి,శ్రీకాంత్,, రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వబడిలో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతాం

- నూతన పాలకవర్గ ప్రోత్సాహం అభినందనీయం
- ప్రధానోపాధ్యాయులు శోభా రాణి,నిరంజన్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్ 10,క్రైమ్ మిర్రర్ :** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి తామంతా కట్టుబడి ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు శోభారాణి, నిరంజన్ రెడ్డి లు తెలిపారు. బుధవారం పీపల్ పహాడ్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించారు.క్రమం తప్పకుండా రోజూ బడి బాట కార్యక్రమం నిర్వహించటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ముప్పై సంవత్సరాలుగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులని చేర్పించాలని ఇంతగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు గడప గడపకు తిరగడం చూసి తల్లిదండ్రులు ప్రభుత్వ విద్య పట్ల విశ్వసాన్ని వ్యక్తపరుస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కూడా తోడై గడప గడపా తిరగడం విశేషం. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులనాగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్, వార్డు సభ్యులు ఎర్ర సువర్ణ అంజయ్య, బద్దం సుధాకర్ రెడ్డి, ఎర్ర పూజా పరమేష్, ఉపాధ్యాయులు, ఉమాదేవి, శ్రీదేవి, సురేష్, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, కారోబార్ దానయ్య, గ్రామ పెద్దలు రోషణగారి మల్లయ్య, చీర్క రంగారెడ్డి, బకనగారి బుచ్చయ్య, ఎర్ర యాదయ్య, కామిశెట్టి అభిలాష్, కావ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడిగడ్డ పునరుద్ధరణ..సాగునీటి కల సాకారం..!!





**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఎండాకాలం నాటికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మేడిగడ్డ బ్యారేజీ వద్ద జరుగుతున్న సాంకేతిక పరీక్షల పనులను ఆయన పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### ప్రాజెక్టు డిజైన్ మార్పులే సమస్యలకు కారణం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 2014కు ముందే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రూ.38 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిందని తెలిపారు. అప్పటివరకు సుమారు రూ.11 వేల కోట్ల పనులు పూర్తయ్యాయని, దాదాపు 30 శాతం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం ప్రాజెక్టు రూపురేఖలను మార్చి మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టిందని, తప్పుడు నిర్ణయాలు మరియు నిర్లక్ష్య వైఖరి కారణంగానే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

### లోపాలపై జాతీయ స్థాయి సంస్థలతో పరీక్షలు

మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో లోపాలు ఉన్నాయనే ప్రాథమిక అంచనాల నేపథ్యంలో, కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల ద్వారా సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యారేజీ కుంగిపోవడానికి గల కారణాలను పూర్తిస్థాయిలో విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారాల కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### ప్రపంచ ప్రఖ్యాత నిపుణులతో రీ-డిజైన్

పునరుద్ధరణ పనుల కోసం ప్రపంచ ప్రఖ్యాత ఆర్ఫీన్ సంస్థను డిజైన్ కన్సల్టెంట్‌గా నియమించినట్లు మంత్రి తెలిపారు. ఐఐటీ బాంబే నిపుణులతో కలిసి బ్యారేజీల రీ-డిజైన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అన్ని సాంకేతిక పరీక్షలు ఈ నెలాఖరు లేదా జూలై మొదటి వారంలో పూర్తయ్యే అవకాశం ఉందని, నివేదికల ఆధారంగా తుది డిజైన్ రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.

### నవంబర్‌లో పనుల ప్రారంభం --2027లో పూర్తి లక్ష్యం

సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏ అనుమతులు లభించిన వెంటనే ఈ వర్షాకాలం అనంతరం నవంబర్-డిసెంబర్ నెలల్లో పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఒకే వర్కింగ్ సీజన్‌లో ప్రధాన పనులు పూర్తి చేసి, 2027 ఎండాకాలం నాటికి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

### నిపుణుల కమిటీ పర్యవేక్షణలో పనులు..

భారత సైన్యంలో అనుభవజ్ఞుడైన కల్నల్ పరిషిత్ మెహ్రా అధ్యక్షతన దేశ, విదేశాలకు చెందిన నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పునరుద్ధరణ పనులకు ముందు ప్రతి బ్యారేజీ భౌతిక స్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. పనుల పురోగతిని స్వయంగా పరిశీలించేందుకే నేడు మేడిగడ్డను సందర్శించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఈ శ్రీనివాస్ గుప్తా, ఆర్డీఓ రవీందర్, ఇరిగేషన్ ఎస్ఈ దస్తగిరి, ఈఈ రమేష్, కన్సల్టెంట్ ఈఈ యాదగిరి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీఓ సురేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, కాంగ్రెస్ నాయకులు ఎరవెల్లి విలాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

- లైసెన్స్ లేని విత్తనాల షాపులపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం డిమాండ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు చేపడుతున్న షాపులపై వెంటనే చర్యలు తీసుకొని నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు.బుధవారం సిపిఎం మండల కమిటీ సభ్యుల- శాఖ కార్యదర్శుల ప్రజా సంఘాల మండల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న బాలరాజు రాజయ్య స్వామీలు మాట్లాడుతూ గత పంటలో నకిలీ విత్తనాల వల్ల రైతులు పెద్ద ఎత్తున దాన్యంలో తాలువచ్చి మోసపోవడంతో పాటు నష్టపోయారని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న విత్తనాల షాప్ ల వల్ల రైతులకు ఈ పరిస్థితి వస్తుందని లైసెన్సు లేని షాపులపై వెంటనే తహసిల్దార్ మరియు ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు, అనేక విత్తనాల షాపుల్లో నకిలీ విత్తనాలను తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న వారిపై తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రస్తుత సీజన్ కు రైతులకు పురుగుమందులు మరియు సరిపడా ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీలో అందే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి గణపతి రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు కల్కూరి ముత్యాలు, రామచందర్,దుబ్బ లింగం,కవిడే సురేష్, బూడిద మనమ్మ,నాయకులు దొడ్డి, బిక్షపతి, కొండూరు సత్తయ్య, చేగురి నగేష్,కొమ్ము స్వామి, ఎటెల్లి నరసింహ, వేముల అమరేందర్, ధ్యానబోయిన యాదగిరి,రుద్రపల్లి లింగయ్య,దండు వేణు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

- బెల్టు షాపుల నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలి...
- రోడ్లపై, మురికి కాలువలలో చెత్త వేస్తే భారీ జరిమానా...
- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్
- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్





**చౌటుప్పల్,జూన్ 10,క్రైమ్ మిర్రర్:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు.పట్టణంలో 'ప్రజా పాలన ప్రగతిక ప్రణాళిక' - 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం 5,6,14,15 వార్డులలో వార్డు సభలను వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

ఈ సభలకు మున్సిపల్ చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ యస్. వెంకటేశ్వర నాయక్ లచే కార్యక్రమాలు నిర్వహించారు. దిగ్విజయంగా సాగాయి. ఈ సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, రెవిన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎం ఆర్ ఓ వీరాబాయి, పోలీస్ శాఖ నుంచి ఎస్ఐ రవీందర్, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ.ఈ సతీష్ పాల్గొని ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు,గృహ జ్యోతి, చెత్త సేకరణ, మురికి కాలువల నిర్వహణ, ఘన వ్యర్థ పదార్థాల సేకరణ, విద్యుత్,వ్యవసాయం, వైద్యం, విద్య, ప్రజా పరిపాలన వంటి తదితర అంశాలపై ప్రజలకు కూలంకషంగా వివరించారు. అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తా:మున్సిపల్ చైర్ పర్సన్ అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మక పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్క పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డుల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను వార్డు సభలలో వివిధ అధికారుల సమక్షంలో నిర్వహించి ప్రజలు తెలపడం వలన వారి వారి సమస్యలు 100% పరిష్కారమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ మోడల్ సిటీగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. బడుగు,బలహీన వర్గాల కుటుంబాలు క్షేమంగా ఉండాలని బెల్టు షాపుల నిర్మూలనకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని దీనికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. చెత్తను రోడ్లపై వేస్తే భారీ జరిమానా తప్పదు :మున్సిపల్ కమిషనర్ "ప్రజలు తమ ఇళ్లలో చేరిన చెత్తను మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ప్రజలకు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, రోడ్ల వెంట, మురికి కాలువల్లో చెత్త వేస్తే పరిసరాలు అపరిశుభ్రమై అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు.నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై చెత్త వేసే వారికి 500 నుండి 5000 రూపాయల వరకు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.వర్షాకాలం/సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి హెల్త్ అసిస్టెంట్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్, ఉడుగు జ్యోతి రమేష్, గడ్డం ఇంద్ర రాజారత్నం,ఆలే శ్రీలత చిరంజీవి, మున్సిపల్ అధికారులు మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో అంజయ్య, వార్డు ఆఫీసర్లు,వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్‌లో నార్కోటిక్ డాగ్స్‌తో పోలీసుల ఆకస్మిక సోదాలు

- గంజాయి విక్రేతలు, వినియోగదారులపై ఉక్కుపాదం:ఎస్ఐ జాడి శ్రీధర్

**రామకృష్ణాపూర్,జూన్ 10 క్రైమ్ మిర్రర్:** పట్టణంలో గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయంగా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. రామగుండం పోలీస్ కమిషనర్, డీసీపీల ఆదేశాల మేరకు బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్నారనే,అలాగే సేవిస్తున్నారనే అనుమానం ఉన్న పలువురు వ్యక్తుల ఇళ్లలో పోలీసులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన'నార్కోటిక్ డాగ్' సహాయంతో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్ మాట్లాడుతూ గంజాయిని ఎక్కడ దాచినా పసిగట్టేలా ఈ నార్కోటిక్ డాగ్స్ పనిచేస్తాయని తెలిపారు.పట్టణంలో ఎవరికైనా గంజాయి సేవించే అలవాటు ఉన్నా,విక్రయించే ఆలోచన ఉన్నా వాటిని తక్షణమే మానుకోవాలని, లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**'ఈగిల్' టీమ్‌తో ప్రత్యేక నిఘా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల నిర్మూలనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఎస్ఐ జాడి శ్రీధర్ పేర్కొన్నారు.ఇందులో భాగంగానే ప్రభుత్వం'ఈగిల్' అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచిందని, ఎక్కడికక్కడే గంజాయిని నిర్మూలించేందుకు ఈ టీమ్ గట్టిగా కృషి చేస్తోందని ఆయన వివరించారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా తుడిచిపెట్టడానికి ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.మన పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి అమ్ముతున్నా, సేవిస్తున్న తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



## సోలార్ ఎనర్జీ సిస్టమ్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**చౌటుప్పల్,జూన్ 10, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్‌లో అవ్వారు సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ నూతన శాఖను మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ లో సోలార్ ఎనర్జీ సిస్టమ్ ప్రారంభం కావడం సంతోషదాయకమన్నారు. సౌర విద్యుత్ రంగంలో విశ్వసనీయ సేవలు అందిస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లా,పరిసర ప్రాంతాల్లో విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న అవ్వారు సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ సంస్థ తన నూతన శాఖను మణికంఠ కాలనీ, హెచ్‌పీ గ్యాస్ ఆఫీస్ లేన్, చౌటుప్పల్‌లో ప్రారంభించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ : ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు సబ్సిడీతో సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేయడంలో సంస్థ విశేష సేవలు అందిస్తోందన్నారు.గత కొన్నేళ్లుగా వందలాది గృహాలు, వ్యాపార సంస్థలు మరియు వ్యవసాయ వినియోగదారులకు సోలార్ వ్యవస్థలను విజయవంతంగా ఏర్పాటు చేసి, ఈ ప్రాంతంలో ప్రముఖ సోలార్ సంస్థగా గుర్తింపు పొందినట్లు వివరించారు. అంతేకాకుండా అత్యుత్తమ నాణ్యత, పారదర్శక సేవలు, సకాలంలో ప్రాజెక్టుల పూర్తి, అమ్మకాల అనంతర సేవల కారణంగా సంస్థ వినియోగదారుల విశ్వాసాన్ని సంపాదించుకున్నదని, విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావడానికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలిపారు.

# గంజాయి, డ్రగ్స్ మరియు సైబర్ క్రైమ్‌లను అరికట్టాలి

- రాష్ట్ర డీజీపీ (టెక్నికల్) వి.వి. శ్రీనివాసరావు , నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ డీవైఎఫ్ఐ వినతిపత్రం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) శ్రీ వి.వి. శ్రీనివాసరావు , నల్గొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, మాదకద్రవ్యాలు మరియు సైబర్ నేరాల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న డ్రగ్స్ వ్యాపారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, బ్యాంకింగ్ మోసాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం, సైబర్ నేరాలపై అప్రమత్తత పెంచడం సమాజం మొత్తానికి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్, డీవైఎఫ్ఐ నాయకులు ఆడెపు రమేష్, గోలి సాయికిరణ్, కూరాకుల బాలు తదితరులు పాల్గొన్నారు.



## మహాసభలను జయప్రదం చేయండి

కత్తుల లింగస్వామి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జూన్ 12న తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు జరుగు మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిట్యాల మండలం నేరడ గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల, ఉపాధి హామీ కూలీల హక్కుల రక్షణకై పోరాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా 20వ మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, సంఘశీ మండల అధ్యక్షులు కోనేటి రాములు, మండలకార్యదర్శి కల్లూరి కుమారస్వామి,నాయకులు కందగట్ల గణేష్, వడ్డేపల్లి ఎల్లయ్య, సంకోజు నర్సింహాచారి, ఐతరాజు అంజయ్య, పోలోజు ఈశ్వరాచారి, కల్లూరి శత్రాగ్ నుకుమార్, చిరాభోయినా వెంకన్న, సిలివేరు బిక్షం, చిర్రభోయినా విజయ్, వరికిప్పల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## పట్టణాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

14వ వార్డులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్

**చౌటుప్పల్, జూన్ 10, క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా బుధవారం గ్రామసభను చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14 వ వార్డ్ లో వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం 14 వ వార్డ్ కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్ 99 రోజుల ప్రణాళికలో చేసిన అభివృద్ధిని వివరించారు.వార్డ్ లోని అన్ని సమస్యలనుమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని ఆమె తెలిపారు.వార్డ్ లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టి కీ తీసుకురావాలని వార్డ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సందగల్ల విజయ సతీష్ గౌడ్,మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్,ఎస్ ఐ, ఏఈ సతీష్,కాంగ్రెస్ నాయకులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి



కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** క్రీడాకారులు అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర జాతీయ స్థాయిలకు ఎదగాలని కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియంలో గత 30 రోజులుగా నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడాకారులు లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని అన్నారు. క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తే గొప్ప గుర్తింపుతో పాటు ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి మినీ స్టేడియాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అన్ని రకాల మౌలిక వసతులతో పాటు మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.వేసవి కాలంలో క్రీడాకారుల కోసం కల్వకుర్తి మినీ స్టేడియంలో క్రికెట్ అసోసియేషన్ సభ్యులు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.రానున్న రోజుల్లో కల్వకుర్తి ప్రాంతం నుంచి గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తమ వంతు సహకరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకుడు దున్న సురేష్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు సుధాకర్, హసన్, జహీర్, చెన్నకేశవులు, మహేష్ రెడ్డి, షఫీ, సీనియర్ క్రీడాకారులు రాజు,అతిఫ్ బారి యశ్వంత్ లతో క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయటమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**క్రైమ్ మిర్రర్, నల్గొండ జిల్లా చీఫ్ బ్యూరో :** మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం అయన నల్గొండ జిల్లా, మాడుగుల పల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మండల కాంప్లెక్స్ భవనాల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణాలు నాణ్యతగా ఉండాలని ,సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఇదే మండలం చెరువు పల్లిలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ సమాఖ్య భవనాన్ని మంత్రి ప్రారంభించారు.మంత్రి మాట్లాడుతూ మాడుగుల పల్లి మండల అభివృద్ధికి ముఖ్యంగా రోడ్లతోపాటు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, 6 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేసామని, ఎల్లమ్మ గూడెం, దాచారంలో సబ్‌స్టేషన్లు మంజూరు చేయడం జరిగిందని ,పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా వంటి పథకాల అమలు చేస్తున్నామన్నారు. మాడుగులపల్లి నుండి మర్రిగూడ వరకు డబుల్ రోడ్డు, అలాగే 60 కోట్ల రూపాయలతో కోనేటిపురం డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు, రాష్ట్రంలో 20 000 కోట్ల రూపాయల వ్యయంతో హ్యాం రోడ్లతో పాటు, మరో ఏడు వేల కోట్లతో పంచాయతీరాజ్ ద్వారా అన్ని గూడెం లకు రోడ్లు నిర్మిస్తున్నామని, దీని ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా, పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి అన్నారు. తిప్పర్తి, కనగల్ మండలాలకు మంజూరు చేసిన జూనియర్ కళాశాలలను మోడల్ భవనాలుగా తీర్చిదిద్దుతామన్నారు. 3,50,000 మంది ఇంటర్ విద్యార్థులకు ఉదయం టిఫిన్ తో పాటు, మధ్యాహ్నం భోజనం అందించడం జరుగుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని, చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. కనగల్, తిప్పర్తి లో జూనియర్ కళాశాలలతో పాటు, కనగల్ ఆసుపత్రి స్థాయి పెంచడం జరిగిందని , అలాగే ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో స్థాయి పెంచామని అన్నారు. చెరువుపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలందరూ స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతి మండలంలో మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి మండలానికి ఒక బస్సు మహిళా సంఘాలకు ఇచ్చామని , వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని, మగవారితో సమానంగా ఎదిగేలా చూస్తామన్నారు . చెరువుపల్లికి 50 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అవసరమైతే మరో 50 ఇండ్లు ఇస్తామని, పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి , ఆర్ అండ్ బి ఎస్ ఈ శ్రీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ జెడ్ పి టి సి సైదులు, సర్పంచ్ సైదిరెడ్డి, సంపత్ రెడ్డి, అధికారులు ఉన్నారు.



# "డబ్బులు ఇస్తేనే లోడింగ్" -- కన్నెపెల్లి వాగులో అక్రమ వసూళ్ల ఆరోపణలు

- రూ.3 వేల నగదు ఇస్తేనే లోడింగ్ చేస్తామన్న సిబ్బంది
- ఫిర్యాదుదారుడి ఆరోపణ
- మేనేజింగ్ డైరెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు
- అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్నెపెల్లి వాగు లోడింగ్ పాయింట్ వద్ద లోడింగ్ చేయించేందుకు టీజీఎండీసీ సిబ్బంది రూ.3 వేల నగదు డిమాండ్ చేశారంటూ ఓ లారీ యజమాని మేనేజింగ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. లారీ యజమాని లింగంపల్లి రామారావు తెలిపిన వివరాల ప్రకారం, తనకు చెందిన ఎపి07టిహెచ్ 7338 వాహనం బుధవారం లోడింగ్ కోసం కన్నెపెల్లి వాగు పాయింట్‌కు వెళ్లింది. అక్కడ విధుల్లో ఉండాల్సిన ఇన్‌చార్జ్ బి. శ్రీనివాస్ అందుబాటులో లేకపోవడంతో, డ్రైవర్ అక్కడ ఉన్న రాజు, నవీన్ అనే సిబ్బందిని సంప్రదించాడు. ఈ సందర్భంగా లోడింగ్ చేయాలంటే రూ.3 వేల నగదు ఇవ్వాలని వారు డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రుసుములు ఇప్పటికే చెల్లించినప్పటికీ అదనంగా డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించగా, డబ్బులు ఇస్తేనే లోడింగ్ చేస్తామని, లేకపోతే లోడింగ్ ఉండదని చెప్పినట్లు ఆరోపించారు. అంతేకాకుండా డ్రైవర్‌తో దురుసుగా, అవమానకరంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పలుమార్లు పీఓను ఫోన్‌లో సంప్రదించినప్పటికీ స్పందన లభించలేదని తెలిపారు. దీంతో టీజీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లారీ యజమాని కోరారు.




# భారత్ విశ్వగురు దేశంగా ఎదగాలంటే ప్రధాని మోదీతోనే సాధ్యమని నరేష్ కుమార్ వ్యాఖ్యలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శ్రీ రాధాకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు భారత్ విశ్వగురు దేశంగా ఎదగాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే అది సాధ్యమవుతుందని శంకర్‌పల్లి మండల మాజీ బీజేపీ ఉపాధ్యక్షుడు, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, గుబ్బిడి పత్తేపురంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం (కృష్ణగిరి పాదాల గుట్ట)లో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ, మోదీ చివరి శ్వాస వరకు దేశ ప్రధానిగా సేవలందిస్తే ఒకప్పటి రామరాజ్యాన్ని మనం చూస్తామని అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు సహా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల భద్రత విషయంలో భారతదేశం సాధించిన పురోగతిని ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యంగా చూస్తున్నాయని, ప్రధాని మోదీ ధైర్యసాహసాలు, పట్టుదల దేశాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మయ్య, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గడువు దాటాక దరఖాస్తులు స్వీకరించలేదు

- మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ స్పష్టత

**రామకృష్ణాపూర్, జూన్ 10 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి పురపాలక సంఘంలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు సంబంధించి గడువు ముగిసిన తర్వాత ఎలాంటి దరఖాస్తులను స్వీకరించలేదని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ విషయంలో కొన్ని దినపత్రికల్లో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో నలుగురు కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక కోసం మే 30న ప్రకటన జారీ చేసి, మే 31 నుంచి జూన్ 6 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా మొత్తం 10 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. జూన్ 5న గద్దం విజయలక్ష్మి, రంగరాజు, హసీనా, బొద్దుల రమ్య, ఎం.డి. అక్బర్ అలీ, కొక్కుల సతీష్ దరఖాస్తులు సమర్పించగా, జూన్ 6న గోపురాజం, మిట్టపల్లి పౌలు, సయ్యద్ అఫ్జల్, ఎం.డి. ఇబ్రహీం దరఖాస్తులు అందినట్లు వివరించారు. అభ్యర్థి రంగరాజు గడువు ముగిసిన తర్వాత జూన్ 9న దరఖాస్తు సమర్పించినట్లు వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని కమిషనర్ స్పష్టం చేశారు. రంగరాజు జూన్ 5వ తేదీననే తన దరఖాస్తును మున్సిపల్ కార్యాలయంలో సమర్పించినట్లు తెలిపారు.



## గోపరాజుపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామసభ సమావేశం గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి మరియు సీజనల్ వ్యాధుల గురించి అలాగే గ్రామంలో మొక్కల పెంపకం చేయవలసిందిగా మరియు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామంలో యువకులు మత్తు పదార్థాల బానిసవకుండా అవగాహన కల్పించడం జరిగింది. ఈసమావేశంలో ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి వార్డు మెంబర్లు గాజుల లక్ష్మమ్మ, పాలకూర్ల బాలమ్మ, మంటపల్లి నరేష్, సంగిశెట్టి సంతోష, కట్ట సుప్రజ, పంచాయతీ సెక్రటరీ పబ్బు నవనీత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ మణెమ్మ, లైన్మెన్ జహంగీర్, వి బి కే మేడి లక్ష్మి, గ్రామ నాయకులూ గ్రామ ప్రజలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం



**సంస్థాన్ నారాయణపురం జూన్ 10 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చిమిర్యాల గ్రామ మాజీ సర్పంచ్ దొనూరి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి మోహన్ రెడ్డికి 60,000, మల్లేపల్లి బాలమణికి 55,000, సుర్వి పద్మ--శంకరయ్యలకు 23,500, దామ ముత్యాలుకి 60,000, ముద్దంగుల ముత్తమ్మకి 11,000, సూర్వి వెంకటయ్యకి 18,000, రూపాయలు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దొనూరి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఆరోగ్య అవసరాల నిమిత్తం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ ఉప సర్పంచ్ ఉప్పల అండాలు యాదయ్య, వార్డు సభ్యులు దామ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేశాని దిలీప్, కేశాని రాజు, సూర్వి ముత్యాలు, మద్రి ఇస్తారి, లబ్దిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 10 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లింగ వారిగూడెం కు చెందిన చిట్యాల సత్తిరెడ్డి (77) మరణించడంతో అతని కుమార్తె సరళ తండ్రి కి తలకొరివి పెట్టారు. సత్తిరెడ్డి గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతనికి కుమారులు లేకపోవడంతో అంత్యక్రియలను ఏకైక కుమార్తె పల్లె సరళ శాస్త్రోక్తంగా బుధవారం నిర్వహించారు. సత్తిరెడ్డి మృతికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహం పై ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఉజ్జిని యాదగిరి రావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.



## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

**మున్సిపల్ చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి**

**వార్డు సభల్లో వినతుల స్వీకరణ**



**రామకృష్ణాపూర్, జూన్ 10(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సకాలంలో అందేలా అధికారులు కృషి చేయాలని క్యాతనపల్లి మున్సిపల్ చైర్పర్సన్ గోడిసెల సంధ్యారాణి సూచించారు.బుధవారం పురపాలక సంఘం పరిధిలోని 7, 10, 16, 18, 21వ వార్డుల్లో నిర్వహించిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' వార్డు సభల్లో ఆమె పాల్గొన్నారు.ఆయా వార్డుల్లో ప్రజల నుంచి వచ్చిన వినతులు,సమస్యలను చైర్పర్సన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి దరఖాస్తును పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు.వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్ పనుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు వేనంక శ్రీనివాస్, గండమాల కృపానందం, పల్లె శ్రీదేవి, బాబ్బర స్వర్ణలత, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భవన కార్మికులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

**బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి**

**చౌటుప్పల్,జూన్ 10,క్రైమ్ మిర్రర్:** భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్,నారాయణపురం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం సమ్మెకు మద్దతుగా ఢిల్లీ మాధవరెడ్డి మాట్లాడుతూ.. కార్మిక సంక్షేమ బోర్డు ఎత్తివేసే కుట్రలు మానుకోవాలని, కార్మికులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా చూడాలని,55 సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఊదరి యాదయ్య,భావన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుండా బోయిన రాములు, బాల ముని నరసింహ,చుక్క యాదయ్య, గౌరవ అధ్యక్షులు బండారి మార్క్ లియా, దశరథ, బద్రి,గాలయ్య,లందగిరి వెంకటేశం, ఎర్రం శ్రీనివాస్,సుర్వి యాదయ్య గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, రాకేష్ మున్నా, చెనగోని వెంకటేశం,బాతురాజు మహేష్,గజ్జల రాజు, బోడ నాగరాజు, యాదగిరి లింగస్వామి, చామల వెంకటేష్, నరసింహ వెంకటేష్, బిక్షపతి, రాజు,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణాలతో గమ్యానికి చేరుకోండి -- మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తోంది,రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి.**





**ఎల్బీనగర్ జూన్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అరైవ్ - అలైవ్ -- మీ కుటుంబం మీ కోసం వేచి ఉంది అనే ఇతివృత్తంతో హయత్‌నగర్ అంబేద్కర్ విగ్రహం పక్కన,బస్ స్టాండ్ సమీపంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి గారు, ఎల్బీనగర్ డీసీపీ శ్రీమతి అనురాధ గారు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. లక్ష్మీ ప్రసన్న, రోడ్ సేఫ్టీ ఆఫీసర్ మనోహర్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి, హయత్‌నగర్ సీఐ నాగరాజు, టి జి ఎస్ ఆర్ టి సి హయత్‌నగర్ డీఎం విజయ్, మాజీ హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, రోడ్డు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు తదితరులు హాజరయ్యారు..

**ఈ సందర్భంగా నర్సింహ్మ రెడ్డి మాట్లాడుతూ..**

రోడ్డు భద్రత అనేది కేవలం పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి రోడ్డు వినియోగదారుడి బాధ్యత అని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రతి రోడ్డు ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ దాగి ఉంటుందని, చిన్న అజాగ్రత్త కూడా ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ "ప్రాణాలతో గమ్యానికి చేరుకోండి -- మీ కుటుంబం మీ కోసం ఎదురుచూస్తోంది" అనే సందేశాన్ని జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం

**విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన**



**ఆత్మకూరు(ఎం),జూన్10/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా 2026-27 విద్యా సంవత్సరం నుండి పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభిస్తున్నాం. ఇందులో 4 సంవత్సరాలు వయస్సు నిండిన విద్యార్థులు చదువుకొనుటకు అర్హులు. ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలసి ఉచిత రెండు జతల ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి, ఆంగ్లంలో బోధన,విద్యార్థి సమగ్రాభివృద్ధికి ఆటలు ఆడుకోవడానికి ఆటస్థలం ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి. కావున 4 సంవత్సరాలు నిండిన విద్యార్థుల నుండి 5 వ తరగతి వయస్సు వరకు గల విద్యార్థులను మా పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చిత్తరంజన్ ఉపాధ్యాయులు జి శ్రీను, ఎస్ లలిత, డి సంతోష తదితరులు పాల్గొన్నారు.

## సర్వపల్లి గ్రామంలో 99 రోజుల ప్రణాళిక ముగింపు గ్రామ సభ



**ఆత్మకూరు(ఎం),జూన్10/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సర్వేపల్లి,రాయిపల్లి, తిమ్మాపురం,ఆత్మకూరు(ఎం) గ్రామాల్లో బుధవారం రోజు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలలో బాగంగా ఆయాగ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణలో సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. సర్వేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన "99 రోజుల ప్రణాళిక"లో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామసభలో పంచాయతీరాజ్ విభాగం అధికారులు, రెవెన్యూ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొని గ్రామాభివృద్ధిపై గ్రామంలో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధిలో సహకరించి ముందుకు రావాలని, ఎవరు కూడా మురుగునీటిని బయటికి వదులకుండా ఇంకుడు గుంతలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ నల్లాలకు ఆన్, ఆఫ్ బిగించుకుని అవసరం మేరకు నీటిని వాడుకోవాలని, ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు నీటిని బజారులలోకి వదిలిపెట్టకూడదని,వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ గా వచ్చే వ్యాధులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పరిసరాలను శుభ్రపరచుకోవాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వాటి స్థానంలో జ్యూట్ బ్యాగులను వాడాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించడానికి మొక్కలు నాటాలని తెలియజేయడం జరిగింది. గతంలో వేసిన పైపులైన్లు పాడైపోయి నీటి లీకేజీలు ఎక్కువగా అవుతున్నాయి కావున వాటి స్థానంలో కొత్త పైపులైన్లు వేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి సూచించడం జరిగింది.గ్రామంలో అవసరం మేరకు సిసి రోడ్లు మంజూరు చేయాలని పిఆర్ ఏఈకి సూచించడం జరిగింది. అదేవిధంగా వివిధ శాఖల అధికారులతో గ్రామంలోని సమస్యలను వివరించి వారికి తెలియజేయడం జరిగింది. అధికారులు వారి యొక్క సహకారాన్ని అందించి గ్రామ అభివృద్ధిలో ముందుండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలానికి నూతనంగా వచ్చిన అధికారులకు శాలువాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.